# నియోజకవర్గంలో గులాబీ గాలి



పోచమ్మబస్తీలో ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె. పద్మావతిడీపీరెడ్డి

- అన్ని వర్గాల మద్దతు కాలేరుకే
- అడుగడుగునా విశేష ఆదరణ
- మంగళ హారతులతో స్వాగతం
- ఓట్లు వేసి మరోసారి గెలిపిస్తామంటున్న ప్రజలు

అంబర్‌పేట, నవంబర్ 14 : అంబర్‌పేట నియోజకవర్గంలో గులాబీ గాలి వీస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా విశేష ఆదరణ లభిస్తున్నది. బస్తీలు, కాలనీలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కుల సంఘాలు అన్నీ ఆయనకు ఒక్కక్కటిగా మద్దతు తెలియజేస్తున్నాయి. తామంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని చెబుతున్నాయి. కాలేరు వెంకటేశ్ ఏ బస్తీకి, కాలనీకి వెళ్లిన అక్కడి ప్రజలు ఆయనకు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు. కాలేరు కూడా ప్రతి బస్తీకి వెళ్లి అక్కడ ప్రతి ఇంటిని తట్టి సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతున్నారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారుల సహాయ సహకారంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఏ డివిజన్‌కు ఆ డివిజన్‌లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు ఉధృతం చేశారు. ప్రతి ఇంటికి వెళ్తున్నారు. బీఆర్‌కే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం బాగ్అంబర్‌పేట డివిజన్‌లోని మహంకాళి టెంపుల్ నుంచి కాలేరు వెంకటేశ్ తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బుర్జుగల్లి, ధోబీగల్లి, పోచమ్మబస్తీ తదితర ప్రాంతాలలో ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో పాటు కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, పార్టీ కో–ఆర్డినేటర్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ తదితరులు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే కాలేరు సతీమణి కాలేరు పద్మ మహిళా నాయకురాళ్లతో కలిసి నల్లకుంట డివిజన్‌లోని న్యూరామాలయం తదితర ప్రాంతాలలో ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని అభ్యర్థించారు.



ధోబీగల్లీలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న కాలేరు వెంకటేశ్



అమ్మా..కారు గుర్తును మరువొద్దు అంటూ ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు



బుర్జుగల్లీలో కాలేరు వెంకటేశ్‌కు హారతి పడుతున్న మహిళలు

# 15 రోజులు కష్ట పడి.. ఐదేండ్లు పని చేయించుకోండి

- బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి
- బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్



ఎస్వీయస్ ఫంక్షన్‌హాల్‌లో అంబర్ పేట డివిజన్ బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, నవంబర్ 14: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పౌరుడూ ఓటు హక్కు వినియోగించుకునేలా అంబర్‌పేట డివిజన్ లోని బూత్ కమీటీల సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. అలాగే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గతం కన్నా పోలింగ్ శాతం పెంచేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మంగళవారం అంబర్ పేట చెన్నారెడ్డి నగర్ ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్‌లో డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన అంబర్ పేట డివిజన్ బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీ సభ్యుల సమావేశంలో స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ఆయన మాట్లాడారు. బూత్ కమిటీల సభ్యులు ఇప్పటి నుంచే తమ పనిని ముమ్మరం చేయాలని ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో అమలు చేయబోయే తెల్లరేషన్ కార్డుదారులకు ఆరోగ్య బీమా, సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళలకు నెలకు రూ.3వేల జీవన భృతి, పేద కుటుంబాలకు రూ.4వందలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిధి రూ.15లక్షలకు పెంపు వంటి పథకాలను గడపగడపకూ వెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. డివిజన్ బూతు కమిటీల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాలేరుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం



అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కాలేరు పద్మ బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు కవితారవు, పల్లె భారతిరెడ్డి, వన్నాడి రమ్య తదితరులతో కలిసి నల్లకుంట డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని న్యూనల్లకుంట ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి మహిళలను కలిసి బొట్టు పెడుతూ కారు గుర్తుకు ఓటు వేసి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. **– అంబర్‌పేట, నవంబర్ 14**



అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దిడ్డి రాంబాబు పిలుపునిచ్చారు. కాచిగూడ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్ ఆధ్వర్యంలో కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ డివిజన్‌లోని వీరన్నగుట్ట, బర్కత్‌పుర, తదితర బస్తీలలో మంగళవారం ప్రచారం నిర్వహించి, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తుమ్మల నర్సింహారెడ్డి, సత్యనారాయణ, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు. **– కాచిగూడ, నవంబర్ 14**

## జాతీయ స్థాయిలో ఉద్యమం ఉధృతం

కాచిగూడ, నవంబర్ 14: మోదీ ప్రభుత్వం బీసీల పట్ల వ్యతిరేక వైఖరి అవలంభిస్తుందని, మార్చుకోకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం ఉధృతం చేస్తామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం కాచిగూడలోని హోటల్‌లో బీసీ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. గడిచిన 75 ఏండ్లుగా దేశంలో బీసీలకు అన్యాయం జరుగువూనే ఉందని అవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. గుజ్జ కృష్ణ, కోట్ల శ్రీనివాస్, సి. రాజేందర్, నందగోపాల్, రామకృష్ణ, నర్సింహాగౌడ్, లడ్డూపటేల్, శివ, బాల్‌రాం, జయంతిగౌడ్, దీపిక, జ్యోతి, రాము, రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



పేదల కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. కాచిగూడలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని కాలేరు వెంకటేశ్ ప్రారంభించి మాట్లాడుతూ.. రెండవసారి అంబర్‌పేటలో అత్యధిక మెజారితో గులాబీ జెండా ఎగురవేసి, సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని నాయకులకు పిలుపునిచ్చారు. దిడ్డి రాంబాబు, బండసూరి, డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మాదేవ్, డాక్టర్ శిరీషాయాదవ్, ఓంప్రకాశ్ యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, ప్రధాన కార్యదర్శి కె.సదానంద్, రవీందర్‌యాదవ్, సునీల్‌బిడ్లాన్, ప్రతిభ, బి.కృష్ణాగౌడ్, క్రాంతి, శ్రీశైలం, బబ్లూ, అంటోని, శేషుపేరి పాల్గొన్నారు. **– కాచిగూడ, నవంబర్ 14**